
మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 634 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 1 మార్చి 2025 | వెల : 2-00



## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

రాయనున్న 62,761 విద్యార్థులు ఫ 86 కేంద్రాల్లో ఏర్పాట్లు


స్వర్ణసాగరం తిరుపతి(విద్య)

ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 20వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నాయి. 32,213 మంది ప్రథమ, 30,548 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం 62,761 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పర్యవేక్షణలో ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి ఏర్పాట్లు పూర్తి చేశారు. 1,400 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మకమైన పిచ్చాటూరు, నాగలాపురం పరీక్ష కేంద్రాల్లో భద్రతను పటిష్టం చేశారు. స్పెషల్ ఆఫీసర్‌తోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు 4, సిట్టింగ్ స్క్వాడ్లు 8, డిపార్ట్‌మెంటల్ అధికారులు 86 మంది, చీఫ్ సూపరింటెండెంట్లు 86 మంది, కస్టోడియన్లుగా 20 మందిని నియమించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. విద్యార్థుల సహాయార్థం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు, సహాయం కోసం 0877 2237200లో కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించరాదనే నిబంధన ఉందని, దీన్ని గుర్తించి విద్యార్థులు జాగ్రత్త వహించాలని ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి సూచించారు.

# బాహుబలీ బడ్జెట్!

## ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు


- ఏపీ చరిత్రలో ఇదే అత్యధికం
- వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు
- అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2.51 లక్షల కోట్లు
- రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నా
- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు






స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ. 6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పుల తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని - మిగతా3లో




## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

బడ్జెట్ కూర్పు ను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి... గ్రూపులు సహించను
టీడీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు హితబోధ
పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం: కేడర్ కు చంద్రబాబు వార్నింగ్
పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు
నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి
ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు



## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

## కూటమి వంచన

బడ్జెట్‌పై వైఎస్సార్‌సీపీ రియాక్షన్
సీఎంని, ఆయన కొడుకుని పొగుడుకోవడమే కనిపించింది: బడ్జెట్ పై బొత్స విమర్శలు
బడ్జెట్ నిరాశకు గురిచేసిందన్న బొత్స
మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం గురించి ఊసే లేదని విమర్శ
ఇది ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్ అని వ్యాఖ్య



స్వర్ణసాగరం అమరావతి

బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఏపీ అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. కూటమి నేతలు హామీలను విస్మరించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు" అని బొత్స నిలదీశారు. "గిట్టుబాటు ధరలేక రైతులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌తో ఎవరికీ ప్రయోజనం లేదు. రైతులు, మహిళలు, యువత - మిగతా3లో



## ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై అమిత్‌షా సమీక్ష
- దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు
- అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి
- నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్

- గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది
- భవిష్యత్తులో ఏపీలో రాబోయే మార్పులు చెప్పిన పవన్
- ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది
- రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉంది



స్వర్ణసాగరం అమరావతి

2025-26 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అమరావతిలో స్వయంగా స్పందించారు. ఈ బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుని ఎన్నికపై కసరత్తు జరుగుతోంది. నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించడానికి ముందు సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న తమిళనాడు, పశ్చిమబెంగాల్, అసోం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలను పార్టీ చేపట్టినట్టు తెలుస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగాల్సి ఉండటంతో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని చెబుతున్నారు. కాగా, పార్టీ జాతీయ అధ్యక్షుడి పేరును సూచించాల్సిందిగా ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లను అధిష్ఠానం ఇప్పటికే కోరినట్టు తెలుస్తోంది. అయితే ఇటీవల కాలంలో బీజేపీ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నందున పార్టీ అధ్యక్ష పదవికి ఎవరికి దక్కుతుందనే విషయం చివరివరకూ ఉత్కంఠగా ఉండవచ్చని చెబుతున్నారు. కొత్త నాయకుడికి ఇటు పార్టీతోనూ, ఆర్‌ఎస్‌ఎస్‌తోనూ సత్సంబంధాలు ఉండటంతో పాటు కుల ప్రాతినిధ్యం, రీజనల్ డైనమిక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లో పగ్గాలు చేపట్టగా, 2020లో లాంఛనంగా ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీకాలం 2024 జూలై వరకూ పొడిగించారు. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్యశాఖను అప్పగించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల క్రమంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతూ వచ్చారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒకరికి ఒకే పదవి ఉండాలనే క్రమంలో కొత్త నాయకుడికి బాధ్యత అప్పగించేందుకు బేజీపీ అధిష్ఠానం తాజాగా కసరత్తు చేస్తోంది.


**దక్షిణాదికి అవకాశం?**

పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు అవకాశం ఉండవచ్చనే ఒక ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ బలం పెంచుకుంటూ ముందుకెళ్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వంతో కలిసి అధికారం పంచుకుంటోంది. ఈక్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఒకరికి పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉండవచ్చని అంటున్నారు. గతంలోనూ దక్షిణాదికి ప్రాధాన్యత కల్పించిన సందర్భాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెదిన బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్య పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం తమిళనాడుకు చెందిన జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్య, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం.వెంకయ్యనాయుడు 2002-2004 మధ్య పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు.

**రేసులో ఎవరు?**

దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, డాక్టర్ కె.లక్ష్మణ్ - ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, వనతి శ్రీనివాసన్- మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఉండవచ్చు. మహిళా నేతకు అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే మాత్రం ఒక మహిళకు బీజేపీ మొదటిసారి పార్టీ పగ్గాలు అప్పగించినట్టవుతుంది.

## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం..




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మార్చి 15 నుంచి 'స్పాడెక్స్' మిషన్ కింద మళ్ళీ ప్రయోగాలు ప్రారంభించనుందని.. ఇస్రో చీఫ్ వి. నారాయణన్ వెల్లడించారు. గతనెల జనవరి 16, 2025న తొలిసారి నింగిలో ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా అనుసంధానం చేయడంతో.. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇస్రో మళ్లీ స్పేడెక్స్ కింద మార్చి 15 నుంచి ప్రయోగాలు మొదలుపెట్టనుంది. ఈ సారి భవిష్యత్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాలను సమకూర్చుకునేందుకు.. చేజర్, టార్గెట్ అనే రెండు ఉపగ్రహాలను వేరు చేసి తిరిగి కలిపేందుకు ప్రయత్నించబోతోంది.

**అసలు ప్రయోగం మార్చి 15 నుంచి.. ఇస్రో చీఫ్..**

"ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది. కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి. ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము. ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేశాం. మార్చి 15 నుంచి 'స్పేడెక్స్' ఉపగ్రహాలపై ప్రయోగాలు చేపడతామని" ఇస్రో చైర్మన్ వి నారాయణన్ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 30న ఇస్రో 'స్పాడెక్స్' మిషన్‌ను ప్రారంభించింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను డాక్ చేసే ప్రయోగాన్ని ప్రదర్శించడానికి ఇస్రో అప్పుడు 'స్పాడెక్స్01, 'స్పాడెక్స్02 అనే రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనేక ప్రయత్నాల తర్వాత ఇస్రో 2025 జనవరి 16న ఈ విజయాన్ని సాధించింది.

## ముంబై తీరంలో ఘోర ప్రమాదం




**ముంబై:** అరేబియా సముద్రంలో ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది. అయితే భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. శుక్రవారం వేకువజామున రాయ్‌గఢ్ జిల్లా అక్షి అలీబాగ్ వద్ద సముద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు చెలరేగి బోటు నుంచి పొగ వస్తుండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. బోటులో చిక్కుకున్న జాలర్లను క్షేమంగా బయటకు తెచ్చాయి. బోటు 80 శాతం కాలిపోగా.. 20 మంది జాలర్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బోటు స్మాకరక్షి గ్రామానికి చెందిన రాకేష్ మూర్తికి చెందిందిగా నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రానప్పటికీ. . షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# కుంభమేళలో 65 కోట్ల మంది...

# ఎలా లెక్కించారంటే..



**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు.అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

## యూ ట్యూబ్ గ్రామం

## 6000 మంది జనాభాకు 1100 చానెల్స్




**రాయ్ పూర్ :** ఆ ఊళ్లోకి వెళ్తే ప్రతీ వీధిలోనూ ఎవరో ఒకరు కెమెరాలు పెట్టుకుని లేదో ఫోన్లతో వీడియోలు షూట్ చేస్తూ.. కంటెంట్ క్రియేషన్ లో కనిస్తారు. ఏ ఇంట్లో చూసినా ఓ యూట్యూబ్ స్టూడియో ఉంటుంది. ఎడిటింగ్ రూమ్ ఉంటుంది. అదేమి పెద్ద ఊరు కాదు.. చిన్న గ్రామం. పేరు తులసి. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉంటుంది. వారంతా సోషల్ మీడియాకు.. యూట్యూబ్ కు బానిసలు కాలేదు. ఉపాధిగా మార్చుకున్నారు. ప్రతి ఒక్క కుటుంబం యూట్యూబ్ తో భారీగా సంపాదిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డారు. ఛత్తీస్ ఘడ్ అంటేనే వెనుకబడిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలోని ఓ చిన్న గ్రామంలో యూట్యూబ్ విప్లవం రావడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఇద్దరు కుర్రాళ్లు మొత్తం మార్చేశారు. తలసి గ్రామం నుంచి ఇద్దరు కుర్రాళ్లు బాగా చదువుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఛత్తీస్ ఘడ్ గురించి అందరికీ తెలిసేలా చేయడానికి ఓ యూట్యూబ్ చానల్ పెట్టారు. దాంట్లో కంటెంట్ ను తమ ఊళ్లోనే రూపొందించేవారు. అయితే ఆ వీడియోలు పాపులర్ అయ్యేవి. ఇదేదో బాగుందని ఇతర యువకులు కూడా యూట్యూబ్ పై దృష్టి పెట్టారు. కానీ అక్కడే క్రియేటివ్ గా ఆలోంచించారు. విభిన్న రంగాల్లో తమ కంటెంట్ ఉండాలని.. ఎవరికి వారు కొత్తగా ఆలోచించి యూట్యూబ్ చానళ్లు ప్రారంభించారు.మొదట యూట్యూబ్ చానళ్లు ప్రారంభించిన కుర్రాళ్లు.. తమకు మాత్రమే చానళ్లు ఉండాలని అనుకోలేదు. ఈ రంగంలో ఎంత మంది అయినా సంపాదించుకోవచ్చని అందర్నీ ప్రోత్సహించారు. కుర్రాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. ఒక్కొక్కరు తమ క్రియేటివిటీని చూపించి సక్సెస్ అవుతూంటే మహిళలు కూడా బయటకు వచ్చి.. వారు కూడా వీడియోలు చేయడం ప్రారంభించారు. మహిళల వీడియోలు కూడా పాపులర్ అయ్యేవి. దీంతో ఇప్పుడు అక్కడ ప్రతి ఇంట్లో యూట్యూబ్ నుంచి వచ్చే సిల్వర్, గోల్డెన్ మెమెంటోలు కనిపిస్తూ ఉంటాయి. ఈ చానల్స్ లోవీడియో లు తీసేవారెవరూ బయటకు పోరు. వీలైనంత వరకూ తమ గ్రామంలోనే కంటెంట్ క్రియేట్ చేస్తారు. ఈ విలేజ్ మంచి పురోగతి సాధిస్తూండటంతో ప్రభుత్వం కూడా ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను ఆ ఊళ్లో ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే యువతరానికి శిక్షణ ఇస్తున్నారు. ఈ యూట్యూబ్ విప్లవం వల్ల ఉద్యోగాలు లేకుండా చెడుదారి పట్టే యువతకు ఇప్పుడు తీరిక లేకుండా క్రియేటివ్ గా ఉన్నారని.. చాలా వరకూ మెరుగుపడ్డారని సంతోషపడుతున్నారు. ఇప్పుడీ విలేజ్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది

# పోసాని కృష్ణ మురళీ ఖైదీ నంబర్ 2261

టాలీవుడ్ నటుడు వైసీపీ నేత పోసాని కృష్ణ మురళీకి కోర్టు బిగ్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. రైల్వే కోడూరు కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయన్ను రాజాంపేట సబ్ జైలుకు తరలించారు. అక్కడ జైల్లో ఆయనకు ఖైదీ నంబర్ 2261ను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోసానిని విడిపించేందుకు లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

**9 గంటల పాటు విచారణ**

కాగా, పోసానిని గురువారం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో దాదాపు 9 గంటల పాటు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆయన్ను విచారించారు. అనంతరం అక్కడ నుంచి నిన్న రాత్రి 9.30 గంటలకు పోలీసులు రైల్వేకోడూరులోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ రాత్రి 9.30 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల వాదనలు కొనసాగాయి. అదే సమయంలో పోలీసుల తరఫు లాయర్లు రిమాండ్ రిపోర్టును కోర్టుకి సమర్పించారు. పోసాని కృష్ణమురళిని 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని రిమాండ్ రిపోర్టులో కోరారు. మరోవైపు పోసాని తరపున దాదాపు 20 మందికి పైగా లాయర్లు కోర్టుకు హాజరయ్యారు. ఇందులో భాగంగా పోసాని తరపున పొన్నవోలు సుధాకర్ వాదనలు వినిపించారు. ఈ మేరకు పోసానికి బెయిల్ ఇవ్వాలని కోరారు. కానీ న్యాయమూర్తి అందుకు నిరాకరించారు. దీంతో పోసానికి 14 రోజుల రిమాండ్ విధించారు. కోర్టు తీర్పుతో పోసాని మార్చి 13 వరకు రిమాండ్‌లో ఉండనున్నారు.

**రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు**

రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలను బయటపెట్టారు. పోసాని తన మాటలతో కులాల మధ్య చిచ్చు పెట్టారని అభియోగాలు మోపారు పోలీసులు. అంతేకాకుండా ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన కుటుంబంపై నోటికి వచ్చినట్లుగా దూషించారని పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపారు. అక్కడితో ఆగకుండా ఆయన నంది అవార్డుల కమిటీపై కూడా కులం పేరుతో అసభ్యకర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అలాగే నారా లోకేశ్‌ను అసభ్య పదజాలంతో తిట్టారని అందులో తెలిపారు.

**ఏం జరిగిందంటే?**

పోసాని కృష్ణ మురళి గతంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు నెట్టింట పలు వీడియోలు వైరల్ అయ్యాయి. అంతేకాకుండా ఆయన ఎన్నో ఇంటర్వ్యూలలో సైతం వారిపై అసభ్య పదజాలం ఉపయోగించారని ఆరోపిస్తూ.. పోసానిపై పోలీసు స్టేషన్‌లలో పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే పోసాని కృష్ణ మురళిని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. రాయచోటి పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలిలో ఏపీ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి తీసుకెళ్లారు.

అనంతరం ఆయనపై సెక్షన్ 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. మరోవైపు పోసానిని పోలీసులు తీసుకెళ్లడంతో ఆయనకి సంబంధించిన పలు వీడియోలను టీడీపీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. గతంలో అతడు చంద్రబాబు, పవన్‌లను ఉద్దేశించి మాట్లాడిన వీడియోలు ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి.

# ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించింద న్నారు. సవాళ్లను ఎదుర్కోవ డంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామ న్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.



### బడ్జెట్‌లో కేటాయింపులు

రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్ అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు. ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు రూ.18,848 కోట్లకు చేరాయి. మూల ధన అంచనా వ్యక్తం రూ.32,712 కోట్లు నుంచి రూ.40,635 కోట్లకు పెరిగింది. జలవనరుల అభివృద్ధి బడ్జెట్ రూ.16,705 కోట్ల నుంచి రూ.18,020 కోట్లకు పెరిగింది. పాఠశాల విద్యకు గతంలో రూ. 29,909కోట్లు ఈసారి కేటాయింపులు రూ.31,806 కోట్లకు చేరాయి. గత బడ్జెట్‌లో పరిశ్రమలు వాణిజ్యం రూ. 3,127కోట్లు కాగా ఈసారి రూ.3,156 కోట్లు కేటాయించారు. యువజన, సాంస్కృతిక శాఖకు గతంలో 322కోట్లు కాగా ఈమారు రూ.469 కోట్లకు పెంచారు. పోలవరానికి రూ.6,705 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.39007 కోట్లు కేటాయించగా ఈసారి నిధులను రూ.47,456 కోట్లకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి వరుసగా గతంలో రూ.18497 కోట్లు, రూ.7557 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు ఎస్సీలకు రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లకు చేరాయి. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు, మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించింది.

### ఏపీ బడ్జెట్‌లో ఆ రంగానికి అధిక ప్రాధాన్యత

ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం కొనసాగుతోంది. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి రూ. 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో ఏపీ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు దాటింది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత కల్పించారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 1-12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తించనుంది. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం జమచేయనుంది. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

### ఆరోగ్య భీమా పథకం...

ఎటువంటి జాప్యం లేకుండా.. కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్‌లో ప్రస్తావించారు మంత్రి పయ్యావుల. ఈ ఏడాదిలోనే రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలులోకి రానుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్‌లో మంత్రి వెల్లడించారు.

### ఉచిత విద్యుత్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ కేటాయించనుంది ప్రభుత్వం. అలాగే మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించనున్నారు. నాయీ బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అందించేలా బడ్జెట్‌లో ప్రస్తావించారు. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు నిర్మించాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్టులో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా రూ. 50 వేలు, ఎస్టీలకు అదనంగా రూ. 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్టులో వెల్లడించారు.

### మత్స్యకారుల కోసం...

చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీపం 2.0 కింద నిధుల కేటాయింపు కేటాయించనున్నారు. అలాగే ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునః ప్రారంభించింది

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్



-మొదటిపేజీ తరువాయి

క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభివర్ణించారు.

ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బడ్జెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు.

గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే గత ఎన్నికల వేళ.. తాము అధికారంలోకి వస్తే.. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. దీంతో 2019 నాటి ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రజా సంక్షేమం పేరిట బటన్లు నొక్కడం ప్రారంభించింది.

అందుకోసం కేంద్రం నుంచి భారీగా అప్పులు తీసుకు వచ్చింది. దీంతో సంక్షేమం పేరిట ప్రజల ఖాతాల్లో నగదు వేయడం తప్పించి.. రాష్ట్రాభివృద్ధిని మాత్రం పట్టించుకొన్న పాపాన పోలేదు. దీంతో రాష్ట్రంలోని అన్ని రహదారుల పరిస్థితి దాదాపుగా పూర్తి అధ్వాన్నంగా మారాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. అదీకాక కూటమిలో బీజేపీ సైతం ఉంది.

ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ సర్కార్.. రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. ఆ క్రమంలో రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌ను సైతం పూర్తి చేసేందుకు వడి వడిగా అడుగుల వేస్తోంది. మరోవైపు చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం .. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు తీసుకు వచ్చింది.. వస్తోంది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం ఒక్కొక్కటిగా ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది.

# కూటమి వంచన..

-మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలను విస్మరించారు. ధరల స్థిరీకరణ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3వేల కోట్లు కేటాయించింది. కూటమి ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెట్టింది" అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మ స్తుతి, పరనిందాగానే బడ్జెట్ సాగింది. గత ప్రభుత్వాన్ని తిట్టడం.. చంద్రబాబు, లోకేష్‌ని పొగడడం తప్ప ఏమీ లేదు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది. కూటమి ఇచ్చిన వాగ్దానాల్లో అరకొరగా ఒకటి రెండు తప్ప ఏమీ చేయలేదు. ఘారిటీ కాదు.. ప్రజల మోసం అనాలి. మహిళలకు 15 వందలు, విద్యార్థులకు 15వేలు, రైతుకు 20వేలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కేటాయింపులు మాత్రం అరకొరగా ఉన్నాయి. 81లక్షల మంది విద్యార్థులు ఉంటే 12వేల కోట్లు కావాలి.. కానీ కేటాయింపులు 9400 కోట్లు కేటాయించారు. మిగిలినవి ఏ విధంగా ఇస్తారు. ఎక్కడ సేకరిస్తారు? చెప్పలేదు. 50 లక్షల మందికి గత ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం" అని బొత్స పేర్కొన్నారు.

"అన్నదాత సుఖీభవ ఇస్తే రూ.12 వేల కోట్లు కావాలి. మహిళలు, నిరుద్యోగుల ఊసే లేదు. ఉచిత బస్సు మాట లేదు.. ఉలుకు పలుకే లేదు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే.. ఇప్పుడు సున్నా తీసేసి 300 కోట్లు పెట్టారు. మిర్చి రైతుల సమస్య పై పోరాటం చేస్తే జగన్‌పై కేసు పెట్టారు. ఒక్కో కిలో, ఒక్క క్వింటా, ఒక్క బస్తా అయినా కొన్నారా?. ఎంతసేపు పొగుడుకోవడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. బడ్జెట్ పై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత మాట్లాడతా. ప్రజలనిమాటలతో గారడి చేసి మోసం చేసే బడ్జెట్ ఇది." అంటూ బొత్స ధ్వజమెత్తారు.



### అంకెలే తప్ప అభివృద్ధి కానరాలేదు: ఎమ్మెల్సీ రవిబాబు

చంద్రబాబు, లోకేష్ ని పొగిదేందుకే సరిపోయింది. వెనుక బడిన తరగతుల అభివృద్ధి కి కేటాయింపులు లేవు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేవు. ప్రజలకు ఇచ్చిన హామీని పూర్తిగా మరిచారు. నిరుద్యోగులకు 3వేల హామీ బడ్జెట్‌లో లేదు. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేకుండా సంపద సృష్టి అంటే కేవలం మోసం చేయడమే.

### బడ్జెట్ పేరుతో మోసం: ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ఇది పేదల వ్యతిరేక బడ్జెట్.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలను మోసం చేశారు. జగన్ కంటే ఎక్కువ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాకా ఒక్క హామీ అమలు చేయలేదు. మహాశక్తికి కేటాయింపులే లేవు. నిరుద్యోగులను రూపాయి కూడా కేటాయింపు చేయకుండా నిట్టనిలువునా ముంచారు. 12 వేల కోట్లు తల్లికి వందనంకి కావాలి.. కానీ కేటాయింపులు అరకొరగా కేటాయించారు. రైతుల్ని మోసం చేశారు. కోటి 55 లక్షల మంది దీపం పథకానికి అర్హులైతే.. 95లక్షల కి కుదించారు..4వేల కోట్లు అవసరం ఐయితే రెండున్నర వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం, లోకేష్‌ని పొగడడం పనిగా పెట్టుకున్నారు. లోకేష్‌ని పోగిడే దానిపై పెట్టిన శ్రద్ధ.. బడ్జెట్‌పై పెడితే బాగుండేది. బడ్జెట్‌పై చర్చలో హామీల అమలు గురించి ఒత్తిడి తీసుకొస్తాం

### బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం: ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

ఆడబిడ్డ నిధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. వైఎస్ జగన్ ఐఆర్ ప్రకటించడంతో ఉద్యోగులను హ్యాపీగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న ఒక్క ఐఆర్ కూడా ప్రకటించలేదు. మెగా డీఎస్సీ అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వలేదు. 5 లక్షల మంది కోచింగ్స్ తీసుకొంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి కూడా ఎక్కడా మాట్లాడలేదు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం.. వీసీలు 17 మందిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అన్ని ఆధారాలు బయట పెడతాం.. ఉన్నత విద్య మండలిలో తప్పులపై ఎంక్వయిరీ చేయిస్తాం.

### అంకెల గారడీ మాత్రమే: ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో పేదలకు ఒరిగేదేమీ లేదు. లక్ష కోట్ల అప్పులు

## మాకు పోస్టులు ఇవ్వడం లేదు.. బీజేపీ ఎమ్మెల్యేల అసంతృప్తి

**విజయవాడ :** ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని బీజేపీ శాసనసభా పక్షం అభిప్రాయపడింది. శుక్రవారం విజయవాడలో ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో బీజేపీ శాసన సభా పక్షం సమావేశమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సంకీర్ణంలో ఉన్నాం కాబట్టి సమస్యలను జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయని నేతలు తెలిపారు.

## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

**అమరావతి**



కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే లు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. రూ. 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే లు అవగాహన పెంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. మళ్లీ సభకు రావాలనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా విభేదాలకు తావులేదని.. గ్రూపులు సహించ బోనని చంద్రబాబు తేల్చి చెప్పారు.

పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు.

నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు.

2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

### జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని వెల్లడించారు. ఆనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇటీవల తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలోనూ కుట్రకోణం ఉందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన ప్రమాదంపై సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో, టీడీపీ నేతలు ఏమరుపాటుగా ఉండొద్దని సూచించారు.

# పల్లె ప్రాంతాల భవిష్యత్తుకు పునాది వేసే బడ్జెట్

:చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, స్వర్ణసాగరం ఫిబ్రవరి 28



పల్లె ప్రాంతాల ప్రగతి, మూల ధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు పునాది వేసేలా 2025 ఏం.పి బడ్జెట్ ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించేలా ఉందన్నారు. అమరావతి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025 ఏపీ బడ్జెట్ పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు.ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న ప్రోత్సాహం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో నవ్యాంధ్ర అభివృద్ధి వైపు అడుగు లేస్తోందన్నారు. తాజాగా శుక్రవారం ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్టే దీనికి నిదర్శనం అన్నారు.వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశముందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.. పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. మూలధన వ్యయం భారీగా పెంచడం వల్ల పెట్టుబడుల ఆకర్షణకు అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# జేడీ డాక్టర్ ప్రభాకర్ సేవలు ఎనలేనివి

:జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ప్రశంస

చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి28

జిల్లా పశుసంవర్ధకశాఖలో ఎన్నో సంవత్సరాల పాటు పనిచేస్తూ మూగజీవాలకు, రైతులకు డాక్టర్ ప్రభాకర్ చేసిన సేవలు ఎనలేనివని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసించారు. జిల్లా ప్రస్తుత శాఖ జాయింట్ డైరెక్టర్ ( జేడీ )గా పనిచేస్తూ డాక్టర్ ప్రభాకర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్థానిక మిట్టూరులోని ఎన్పీసీ పెవిలియన్ లో జరిగిన జేడీ డాక్టర్ ప్రభాకర్ పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ సేవలను కొనియాడారు. జిల్లాలో పశువుల సంతతిని పెంచేందుకు, పశుగ్రాసం పెంపకం, పశువుల వ్యాధి నివారణ, పశు రుణాల పంపిణీ, టీకాల కార్యక్రమాల్లో జేడీ ప్రభాకర్ చురుగ్గా పాల్గొనేవారని తెలిపారు. ముఖ్యంగా విధి నిర్వహణలో ఆయన అంకితభావంతో పని చేసేవారన్నారు. ముఖ్యంగా తమ శాఖలోని ఉద్యోగులు, సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నిర్దేశించి లక్ష్యాలను సాధించడంలో ప్రభాకర్ దిట్టగా పేరు ప్రఖ్యాతలు సాధించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జెడి డాక్టర్ ప్రభాకర్ దంపతులను దుస్సాలువతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని ఆయా శాఖల ఉన్నతాధికారులు, పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, సిబ్బంది డాక్టర్ ప్రభాకర్ ను అభినందించారు.




కాగా ఈ కార్యక్రమంలో జేడీ ప్రభాకర్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్నకు ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలి జిల్లా కలెక్టర్ కి జనసేన నాయకులు వినతి పత్రం

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28



తిరుపతి జిల్లాసత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ చైర్మన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు జనసేన నాయకులకు కి నిన్నటి రోజున విద్యార్థులు ప్లే గ్రౌండ్ కొరకు వినతి పత్రం అందజేశారు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు నీ జనసేన నాయకులు తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి కలిసే వినతిపత్రం అందజేసి మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి దాదాపు 65 సంవత్సరాలవుతుంది ఈ స్కూల్లో విద్యార్థులు 724 మంది పిల్లలు చదువుతున్న మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్లేగ్రౌండ్ సౌకర్యం ఉంది కానీ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్లే గ్రౌండ్ లేకపోవడం చాలా బాధాకరమని తెలియజేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో మండలంలో ఉన్న హై స్కూల్ నందు పర్యటించి ప్లే గ్రౌండ్ సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. వెంకటేశ్వర్లు. విజయ్ కుమార్. స్కూల్ చైర్మన్. ఉదయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడుగా షేక్ ఫిరోజ్ అహ్మద్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 28



చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు గా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రానికి చెందిన షేక్ ఫిరోజ్ అహ్మద్ ను నియమించినట్లు రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక కార్యవర్గం శుక్రవారం ప్రకటించారు గతంలో పూతలపట్టు నియోజకవర్గం లో షేక్ ఫిరోజ్ అహ్మద్ కరోనా సమయంలో కోవిడ్ మృతదేహాలకు దహనక్రియలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.ఇప్పుడు కూడా పూతలపట్టు నియోజకవర్గంలో ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో అనాధ శవాలకు సాంప్రదాయ పద్ధతులతో అంతక్రియలు నిర్వహిస్తున్నారు ఫిరోజ్ అహమద్ గతంలో చిత్తూరు జిల్లా వక్ బోర్డు కార్యదర్శి గా ప్రస్తుతం బంగారుపాళ్యం మండల విప్ గా వున్నారు ఫిరోజ్ అహ్మద్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల జిల్లా నియోజకవర్గం లోని పలువురు ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## టేకుమంద లో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 28




చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని టేకుమంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల టేకుమంద లో శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శన ను మండల విద్యాశాఖాధికారి 2 రమేష్ బాబు ప్రారంభించి శాస్త్ర ఫలాలు ప్రజా సంక్షేమం కోసమే నని, వినాశనం కాదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ శాస్త్రం సాంకేతిక రంగాలలో భారత దేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు సైన్స్ ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్ విజయకుమారి లు రామన్న ఫలితం దాని అనువర్తనాలు వివరించారు.ఈ సందర్భంగా ఇటీవల సౌరకుటుంబం లోని గ్రహాలు ఒకే కక్ష్యలో చేరిన విషయాన్ని రూపొందించిన ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వేణురెడ్డి, కేశవులు,దేవకీ, వెంకటరమణ, వెంకటస్వామి, జయప్రకాశ్,శుభలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## దాతల దాతృత్వాన్ని విద్యావంతులైన పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు సుబ్రమణ్యం

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28



విద్యావంతులైన పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు నెల్లూరు సుబ్రమణ్యం అన్నారు. కోట పట్టణంలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25వ ఉత్తమ విద్యార్థుల అభినందన ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు నెల్లూరు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు పాఠశాల ప్రాముఖ్యత గురించి కొనియాడారు. 25 ఏళ్లుగా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదు బహుమతులను అందజేయడం అభినందనీయమని చెప్పారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఇటీవల గణతంత్ర అవార్డును తీసుకున్న పాఠశాల పీడీ వల్లీ అహ్మద్ ను పాఠశాల సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోట,వంజివాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రధానోపాధ్యాయులు ఉదయ్ భాస్కర్,నాగయ్య,ఆవుల సుబ్బయ్య,వెంకటేశ్వర్లు,డ్రాయింగ్ ఉపాధ్యాయులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్కె హజీర, తదితరులు పాల్గొన్నారు.

## వేస్టేజ్ ట్రాన్స్పోర్ట్ కంటైనర్ ని పట్టుకున్న అటవీశాఖ అధికారులు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

వరదయ్యపాలెం మండలంలోని కదూరు రిజర్ ఫారెస్ట్ ఏరియాలో వేస్టేజ్ డంపింగ్ యార్డ్ నుండి పరిశ్రమకు ఉపయోగం లేని వేస్టేజ్ ను అన్లోడ్ చేస్తుండగా పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు...వివిధ పరిశ్రమల వద్ద సేకరించిన వేస్టేజ్ ను తరలించడానికి కాంట్రాక్ట్ తీసుకున్న ఓ కాంట్రాక్ట్ కు చెందిన వేస్టేజ్ గోడౌన్ లో నుంచి పర్యావరణానికి హాని కలగకుండా వేస్టేజ్ బర్నింగ్ సెంటర్లకు తరలించాల్సింది పోయి....డబ్బు ఆదా చేసే దురాలోచనతో ప్రక్కనే ఉన్న అటవీ ప్రాంతం పై దేగ కన్ను వేసిన ఇలాంటి కాంట్రాక్టర్లను ప్రోత్సహించడం ఆయా పరిశ్రమలు బాధ్యతతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.....గతంలో



కూడా ఈ అటవీ ప్రాంతంలో ఇదేవిధంగా చెత్తను తీసుకుని వచ్చి వేస్తుంటే అప్పటి అటవీశాఖ అధికారి కఠిన చర్యలు తీసుకోవడంతో దాని తరువాత రావడానికి కూడా భయపడ్డారు.....

ఏది ఏమైనా కాలుష్యం కొరల నుండి అటవీ ప్రాంతాన్ని కాపాడాలంటే అటవీశాఖ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...సమయానికి బీట్ ఆఫీసర్ గమనించి వారిని అదుపులో తీసుకున్నాడు కాబట్టి ఈ బాగోతం బయటపడింది...లేకుంటే అన్లోడ్ చేసిన తర్వాత అలాగే వదిలేసేవారా..? లేకుంటే నిప్పు పెట్టి వెళ్లేవారా...ఆయా పరిశ్రమల వద్ద అనధికారిక వేస్టేజ్ గోడౌన్లపై అధికారులు దాడులు నిర్వహించి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు...

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## మంగళపల్లి లో జనవిజ్ఞాన వేదిక 38వ ఆవిర్భావ దినోత్సవం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 28



బంగారుపాళ్యం మండల పరిధిలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక 38 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం రోజునే 1988 ఫిబ్రవరి 28న జన విజ్ఞాన వేదిక ఆవిర్భవించిందని తెలిపారు .ఈ సందర్భంగా ప్రజలలో మూఢనమ్మకాలను తొలగించడం కోసమై సైన్స్ మ్యాజిక్ షోను నిర్వహించారు. ఈ మ్యాజిక్ షోలో చేతిలో కర్పూరం వెలిగించి నోట్లో వేసుకోవడం ,విద్యార్థి తలపై మంట వెలిగించడం,సూలాన్ని నాలుకపై గుచ్చుకోవడం మొదలైన వాటిపై మ్యాజిక్ ను నిర్వహించి అందులో దాగి ఉన్న సైన్స్ నియమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈరోజు పాఠశాలలో అనేక ప్రయోగాలను నిర్వహించారని దీని ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు అనంతరం విద్యార్థులు మూఢనమ్మకాలపై మరియు సైబర్ నేరాలపై లఘు నాటికలు ప్రదర్శించి అందరి మన్నళ్లు పొందారు సైన్సు ఉపాధ్యాయులు పిల్లారప్ప,ప్రేమ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రమాదేవి సంజీవి భారతి ధన శేఖర్ మోహన్ రెడ్డి సంపంగి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వీల్ చైర్ డే



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

నెల్లూరు సంయుక్త ప్రాంతీయ కేంద్రం సి ఆర్ సి లో శుక్రవారం వీల్ చైర్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మదీనా వాచెస్ ప్రోప్రైటర్ డాక్ట ర్ లయన్ షేక్ ఇంతియాజ్ హాజరైనారు.ప్రాంతీయ కేంద్రం నెల్లూరు డైరెక్టర్ మనోజ్ కుమార్ వీల్ చైర్ ప్రాధాన్యత వివరించి 2008లో అమలులోకి వచ్చిందన్నారు. షేక్ ఇంతియాజ్ తన సందేశంలో సిఆర్ సి సేవలను ప్రశంసించారు ఫ్రీ కోచింగ్ బ్లైండ్ స్టూడెంట్స్కు ఉచితంగా చేతి గడియారాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ చేతి గడియారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న చిత్తూరు జిల్లా ప్రతినిధులు.

చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి 28



విజయవాడలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యవర్గం జర్నలిస్టుల సంక్షేమం భద్రతే ప్రధాన అంశాలుగా సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. జర్నలిస్టుల కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి జర్నలిస్టుల సంక్షేమ నిధికి నూరుకోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేసింది.జర్నలిస్టుల భద్రతకు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశం జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైన పింఛన్లు ఇంటి స్థలాలు జర్నలిస్టుల పిల్లలకు రాయితీ అక్రిడేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరింది. సంఘాన్ని సంస్థగతంగా బలోపేతం చేయాలని అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కమిటీల ఏర్పాటు జిల్లా మహాసభలు మార్చి నెలాఖరిలోపు పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది. ఏప్రిల్ నెలలో విశాఖపట్నంలో రాష్ట్ర మహాసభలు జరపాలని సమావేశం నిర్ణయించింది. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా నుంచి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రకాష్, సలీం,ఏఏపీబీజేఏ జిల్లా అధ్యక్షుడు చల్లా జయచంద్ర , రాష్ట్ర నాయకులు జయరాజ్, పుంగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హిదాయతుల్లా,అప్ప పాల్గొన్నారు.

## ఆర్మేనుపాడులో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

హెచ్ఎం సిహెచ్ వెంకటేశ్వర్లు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 28:



మండలంలోని ఆర్మేనుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్ దినోత్సవం కార్యక్రమాన్ని హెచ్ఎం సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ప్రదర్శనలు, వ్యాసరచన, వకృత్వం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మల్లికార్జున, అంకయ్య, సర్దార్ భాష, నాగమణి, నరసింహారాజు, చంద్ర బోస్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యం



## మండల విద్యా శాఖ అధికారి త్యాగరాజు రెడ్డి

తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-28

తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గణనీయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని మరియు విద్యార్థులలో ఉండే నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యం అని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పాఠశాల విద్యార్థులు ఉంచిన సైన్స్ ప్రదర్శనలను సందర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సి. ఆర్ .సి ప్రధానోపాధ్యాయులు దేవరాజులురెడ్డి, ఉపాధ్యాయులు మరియు సిఆర్పి చిట్టిబాబు, గోపి పాల్గొన్నారు

# గురువుకు ఘన వీడ్కోలు



## - ప్రధానోపాధ్యాయులు పి.ఎ.రత్నం పదవి విరమణ

స్వర్ణసాగరం దోర్నకల్ ఫిబ్రవరి 28

సమాజాన్ని తీర్చిదిద్దే పౌరులను అందించే మహోత్తర అవకాశం ఒక ఉపాధ్యాయునికే దక్కుతుంది. శుక్రవారం మండల పరిధి బూరుగుపాడు మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఏ. రత్నం పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పి.ఏ రత్నం ఎమేల్య దంపతులు మాట్లాడారు.తను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమకం నాటి నుంచి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పాను. అనేకమంది విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించారు.ఇంతకంటే గొప్ప ఆనందం మరొకటి లేదని ఆయన పేర్కొన్నారు.తోటి ఉపాధ్యాయులు, అధికారులు,గ్రామీణ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయ భారత్ హాస్పిటల్ -నెల్లూరు వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

మార్చి 1వతేది ఉదయం 9గంటలకు నార్త్ రాజుపాలెం లోని zp high school ప్రక్కన కొండా శంకర రెడ్డి &మహాలక్ష్మమ్మ జూనియర్, డిగ్రీ కాలేజీ స్థలం నందు మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహస్తున్నట్లు హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ తెలియచేసారు. ముఖ్య అతిధిగా కోవూరు MLA శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని శిబిరాని ప్రారంభిస్తారు. ఈ శిబిరం జనరల్ ఫిజెషిన్, ఆర్థోపెడిక్,గర్భకోశ వ్యాదులు, కంటి, సర్జరీ , చిన్నపిల్లలకు, మొ " వ్యాధులకు చూడబడును. బీపీ, షుగర్, ECG మొ "పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వబడును. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాము.

# మనోవేదనతో రైలు కిందపడి ఆత్మహత్య

## నెల రోజుల వ్యవధిలో కుమార్తె,తండ్రి మృతితో విషాదఛాయలు

సూళ్లూరుపేట స్వర్ణసాగరం:



కన్నబిడ్డ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో ఆమె జ్ఞాపకాలను మరచిపోలేక తండ్రి రైలు కింద పడి మృతి చెందిన హృదయవిదారకర సంఘటన సూళ్లూరుపేట పట్టణంలో చోటుచేసుకుంది.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని మసీదు వీధికి చెందిన సామ్యూల్ జయకుమార్ (59) శుక్రవారం రైళు కిందపడి ఆత్మహత్య పాల్పడినట్టు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేశారు.వివరులు సామెల్ జయకుమార్ విద్యాబోధనలతో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది తమలో మనోధైర్యాన్ని కలిపిస్తూ ప్రయోజకులను చేసిన ఉపాధ్యాయుడిని మనోవేదన రూపంలో మృత్యుం కబళించింది.వివరాల మేరకు సూళ్లూరుపేట రైల్వే గేట్ సమీపంలో అనుమానస్పద స్థితిలో రైలు కింద పడి మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున పోలీసులు పరిశీలించి మృతుడు తిరునామల్లి శామ్యూల్ జయకుమార్‌గా గుర్తించిన బంధువులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న బంధువులు బోరుమని వినిపిస్తూ కన్నీరుమున్నీరయ్యారు.గత జనవరి నెలలో సామ్యూల్ జై కుమార్ కుమార్తె కాలేజీకి వెళ్లి రాకపోవడంతో తన కుమార్తె ఆచూకీ కోసం తీవ్రంగా గాలించినప్పటికీ ఎక్కడ తన కుమార్తె ఆచూకీ లభించకపోగా జనవరి 30న కుమార్తె వివాహ వేడుకలు జరగాల్సిన కుటుంబంలో హృదయ విదారక సంఘటన వెలుగు చూసింది,గూడూరు వద్ద పంబలేరు వాగులో కుమార్తె లెహర్నిశ మృతదేహం లభించడంతో ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయం విధ్యతమే,దీంతో నాటి నుండి తండ్రి శామ్యూల్ జయకుమార్ తీవ్రంగా మనస్థాపానికి లోనై అనునిత్యం తన కుమార్తె జ్ఞాపకాల్లో గడుపుతూ మనోవేదన గురవుతుండే వారిని తెలిపిన కుటుంబ సభ్యులు,కన్నబిడ్డ జ్ఞాపకాలను మరవలేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనే మనస్థాపం చెంది శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిప్యారు. నెలరోజులు వ్యవధిలో తండ్రి కుమార్తెల మృతులతో కుటుంబంలో విషాదఛాయలు అలు ముకున్నాయి.సూళ్లూరుపేట రైల్వే-జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

# గ్రావెల్, మెటల్ క్వారీ పై ప్రజాభిప్రాయ సేకరణ






## భువనగిరిపాలెం లో ప్రజల నుండి వివరాలు సేకరించిన ఆర్డీవో కిరణ్మయి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ రాజశేఖర్

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 28:

మండలంలోని భువనగిరి పాలెం గ్రామంలో గ్రావెల్ అండ్ మెటల్ క్వారీ సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ రాజశేఖర్ లు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 1లో 5 ఎకరాలు భూమికి సంబంధించి అధికారులు టెండర్ ప్రక్రియను నిర్వహించారు. ఈ భూమిని సుజిత్ ఇన్ఫ్రా సంస్థ టెండర్ పద్ధతిలో దక్కించుకుంది. ఈ క్రమంలో భూమికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆర్డీవో కిరణ్మయి నిర్వహించారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు. క్వారీ నిర్వహించే సమయంలో దుమ్ము రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. స్పందించిన సుజిత్ ఇన్ఫ్రా యజమానులు రోడ్డుపై దుమ్ము ధూళి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీళ్లు పడతామని అధికారులకు తెలియజేశారు. గ్రామస్తుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు లేవని అధికారులు తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పట్టిస్తే బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పద్మావతి, సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై స్వప్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

## టైలర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంభాకం చిన్ని రాజు డిమాండ్.

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28





వరదయ్యపాలెం మండల కేంద్రంలో అంతర్జాతీయ టైలర్స్ డే ను నిర్వహించారు. వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వరదయ్యపాలెం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని రాజ్ మాట్లాడుతూ టైలర్ వృత్తిని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి టైలర్స్ కు సహాయ సహకారాలు అందించాలని చిన్ని రాజ డిమాండ్ చేశారు. ప్రపంచ మానవాళికి నాగరికతకు మనుషులు బట్టలు వేసుకోవడం అనేది ఒక భాగమని పెళ్లిళ్లకు పండుగలకు పుట్టినరోజులకు శుభకార్యాలకు దుస్తులను తయారు చేసే టైలర్స్ కి కనీస అవసరాలు కూడా తీరకుండా తమ పిల్లలకు సరైన చదువులు లేక వారి కుటుంబ సభ్యులకు సరైన వైద్య సదుపాయాలు లేక సమాజంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మారుతున్న ప్రపంచంలో పెద్ద పెద్ద మాల్స్ రెడీమేడ్స్ రావడంతో చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న టైలర్స్ కు రోజురోజుకు వృత్తి సంక్షోభంలోకి కూరుకుపోతుందని దీన్ని ప్రభుత్వం గుర్తించి టైలర్స్ ని ఆదుకోవాలని ఆయన కోరారు ఇవాళ ప్రభుత్వం ప్రకటిస్తున్నటువంటి సబ్సిడీ రుణాలను కులంతో సంబంధం లేకుండా వృత్తిపరంగా కేటాయించాలని టైలర్స్ కు నివాస స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని ఈ సందర్భంగా టైలర్స్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# 1 నుంచి 31 వరకు గాలికుంటు వ్యాధి మరియు బృసెలా వ్యాధి నివారణ కార్యక్రమాలు



## పశుసంవర్ధక శాఖ ఏడి మురలీకృష్ణ వెల్లడి

ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

జాతీయ పశు వ్యాధి నియంత్రణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మార్చి ఒకటి నుండి మార్చి 31 వరకు పాడి పశువులకు ఎద్దులకు పశుసంపద అన్నిటికి గాలికొంటు వ్యాక్సిన్ మరియు బ్రూస్ అల్లా వ్యాక్సిన్ ఇందుకూరుపేట మండలంలోని అన్ని గ్రామంలో రేపటి నుంచి నెల రోజులపాటు ఇందుకూరుపేట మండల పశు వైద్య సిబ్బందితో నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడి మురళీకృష్ణ తెలిపారు మండలంలోని పశుసంపద కలిగిన రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పశు వైద్యశాల ఇందుకూరుపేట లో గోడ పత్రిక ఆవిష్కరణ చేసినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో ముదివర్తి పాలెం మరియు మైపాడు డాక్టర్లు డాక్టర్ హరిబాబు డాక్టర్ అసలమత్తర్ మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ సన్మానం



పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 28.

మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగ పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన పిల్లెల కామేశ్వరరావు కు శుక్రవారం కార్యాలయ ప్రాంగణంలో ఘన సన్మానం చేశారు. శాలువలు, పూలమాలలతో సన్మానం చేసి శేష జీవితం ఆయురారోగ్యలతో గడపాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ ప్రమీల రాణి,ఎంఈఓ శంకరయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, సర్పంచులు దేవారెడ్డి నాగేంద్రారెడ్డి, కండమూడి శివ కుమార్,నాయకులు దస్తగిరి సాహెబ్, కార్యదర్శులు మధు మోహన్, శ్రీహరి, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.

## జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28 :

జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

పొదలకూరు మండలంలో...పొదలకూరు-1, మరుపూరు, వావింటపర్తి, తాటిపర్తి-1,2, నావూరు, మహ్మదాపురం, డేగపూడి, బిరదవోలు, సూరాయపాలెం, బత్తులపల్లి, దుగ్గుంట, నేదురుపల్లి, విరువూరు

వెంకటాచలం మండలంలో... వెంకటాచలం మండలంలోని కురిచెర్లపాడు, చవటపాలెం, నిడుగుంటపాలెం, ఇడిమేపల్లి, తిక్కవరప్పాడు, పూడిపర్తి, జివిఆర్‌పాలెం, వెంకటాచలం, అనికేపల్లి, కసుమూరు-1, 3, కంటేపల్లి, కనుపూరు, చెముడుగుంట, కాకుటూరు, సర్వేపల్లి, ఈదగాలి, ఇస్కపాలెం.

టిపి గూడూరు మండలంలో...కోడూరు-1, చిన్నచెరుకూరు, పోట్లపూడి, వెంకన్నపాలెం, కోడూరు-2, టిపి గూడూరు, మాచర్లవారిపాలెం, ఈదూరు, వరకవిపూడి, వరిగొండ-1,2, పేడూరు, ఇస్కపాలెం, నరుకూరు

మనుబోలు మండలంలో....మనుబోలు-1, కాగితాలపూరు, జట్లకొండూరు, వీరంపల్లి, మడమనూరు, అక్కంపేట, పిడూరు, బద్దేవోలు, గురివిందపూడి, చెరుకుమూడి, కట్టువపల్లి, చెర్లోపల్లి, మనుబోలు-2, వెంకన్నపాలెం.

ముత్తుకూరు మండలంలో... బ్రహ్మదేవం-1, కృష్ణపట్నం, వల్లూరు, ముసునూరువారిపాలెం, నారికేలపల్లి, పంటపాలెం, పిడతాపోలూరు, తాళ్లపూడి, వల్లూరు.

కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# సత్యవేడులో రేపటి నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

## ప్రిన్సిపాల్ జగన్మోహన్ తెలిపారు

స్వర్ణ సాగరం సత్యవేడు



తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి ఒకటి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్నీ కూడా పూర్తి చేయడం జరిగింది అన్నారు. కళాశాలలో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాలు సంబంధించి మూడువందలాపది మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని ఆయన చెప్పారు.ఇంటర్ పరీక్షల కోసం పన్నెండు గదులను కేటాయించే కేటాయించినట్టు పేర్కొన్నారు.ఎటువంటి మాస్ కాఫింగు తావు లేకుండా అన్ని పరీక్ష గదుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు అవసరమైన బల్లులు,తాగునీటి వసతి కల్పించినట్టు ఆయన వివరించారు.ఇందులో భాగంగా మార్చి ఒకటవ తేదీన మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు,మూడో తేదీన రెండవ సంవత్సర విద్యార్థులకు తెలుగు పరీక్ష జరుగుతుం దన్నారు.మార్చి ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతుందన్నారు. ఉదయం తొమిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటలకు పరీక్షలు జరుగుతుందన్నారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఇంటర్ పరీక్ష రాసే విద్యార్థులందరూ పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలన్నారు. సమయం దాటి వచ్చే విద్యార్థులకు పరీక్షలు రాసేదానికి అనుమతించమన్నారు.కాగా ఇంటర్ పరీక్షలకు ప్రధాన పరీక్షా అధికారిగా జగన్మోహన్ ఆచారి,డిపార్ట్మెంట్ అధికారిగా జాకీర్ హుస్సేన్ వ్యవహరించనున్నారు

# “విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనలు” ఎంతో అవసరం

## జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విశ్రాంత 'వాయిసేన వింగ్ కమాండర్ శ్యాం ప్రసాద్'

నెల్లూరు స్వర్ణ సాగరంఫిబ్రవరి 28

విద్యార్థులలో బాల్యం నుంచి సైన్స్ పై ఆలోచనలు అవగాహన ఎంతో అవసరమని వాయుసేన విశ్రాంత వింగ్ కమాండర్ వల్లూరు శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ధనలక్ష్మీపురంలోని నారాయణ విద్యాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు తన సందేశం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యంలో పిల్లలు సైన్స్ పై ఆసక్తి కలిగి ఉంటారని వాటిని ప్రోత్సహించి వెలుగుకు తీసుకు రావడంలో ఇటు ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రుల పాత్ర



ఎంతైనా ఉందన్నారుఎంతో ఎత్తులో ఉన్న ఆలయాలపై శిల్ప నైపుణ్యం శిల్పుల కృషి ధ్వజస్తంబాల ఏర్పాటు గర్భగుడుల నిర్మాణాలు ఒకటేమిటి అన్ని రంగాలలో ప్రపంచంలో సైన్స్ విస్తరించడం జరిగిందన్నారు. జీవితంలో మానవాళి సైన్స్ తో ముడిపడి ఉందన్నారు. మానవులు రోదసి ప్రయాణం చేయడం శాస్త్రవేత్తల కృషి కారణమన్నారు. విద్యార్థుల ప్రయోగాలను తిలకించి అభినందించారు. ప్రిన్సిపాల్ శాంతి తన సందేశంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఆలోచనలు నేటి యువతరానికి ఆదర్శం కావాలన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ ప్రతినిధులు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ



## పట్టు వస్త్రాలు సమర్పించిన కాణిపాకం ఆలయ ఈవో దంపతులు

కాణిపాకం, ఫిబ్రవరి 28 స్వర్ణ సాగరం

శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారికి కట్టు వస్త్రాలు సమర్పణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నుండి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవస్థానం ఈ.వో పెంచల్ కిషోర్ , వారి దంపతులు, కాణిపాకం దేవస్థానం తరుపున ప్రతి సంవత్సరం లాగానే ఆనవాయితీగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఈ.వో బాపిరెడ్డి , డీఈఓ ఎన్. ఆర్. కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, కాణిపాకం దేవస్థానం సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు చిట్టిబాబు,దేవస్థానం సిబ్బంది రాజేష్, రాకేష్, అర్చకులు, వేద పండితులు, స్థానిక కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడీమేడ్ వస్త్ర ప్రపంచంలో దిగాలుగా దర్జీలు..

## ఆకృతిని ఇచ్చి కళాత్మకంగా తీర్చిదిద్దేది దర్జీలు

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 28 :





ప్రపంచ టైలర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని దర్జీ మిత్ర సేవా సంఘం సభ్యులు శుక్రవారం టైలర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.సంఘ సభ్యులు టైలరింగ్ మిషన్ సృష్టికర్తకు నమస్కరించుకుని దర్జీ మిత్ర సంఘ అధ్యక్షులు చెంచు కృష్ణయ్య మాట్లాడుతూ మార్కెట్లో రెడీమేడ్ దుస్తులు విపరీతంగా కరిగిపోవడంతో జనం వాటి పట్ల మక్కువ చూపుతున్నారని దాంతో టైలర్లకు ఉపాధి కరువైందన్నారు.గతంలో పండుగలు,పర్వదినాలు,శుభకార్యాలు సమయంలో చేతినిండా పనితో బిజీగా ఉండే దర్జీలు నేడు ఉపాధి లేక వారి కుటుంబాల పోషణ కష్టతరంగా మారుతుందని ఆవేదనకులోనయ్యారు.చిన్న గదుల్లో షాపులు పెట్టుకుని వచ్చే అరకొర కష్టమర్లకు దుస్తులు కుడుతూ జీవనం సాగిస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం మా కష్టాలను గుర్తించి మాకు సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిత్రాల మునీంద్ర,సురేంద్ర,గోపి,వెంకటాచలం,రాము తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు తండ్రి మృతదేహానికి వైసిపి నేతలు నివాళులు



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామ సర్పంచ్ రూబెన్ తండ్రి ప్రకాశం మృతదేహానికి పలువురు వైసిపి నేతలు నివాళులు అర్పించారు.శుక్రవారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్,బీరేంద్ర రాజు,చంద్రశేఖర్ రెడ్డి,భానుప్రకాష్ రెడ్డి,వైస్ఎంపీపీ రాబర్ట్,సర్పంచులు రవిరెడ్డి,శేఖర్,గోవిందస్వామి, మధురాజు,ఎంపీ రవి, పళని,రాజశేఖర్,మునికుమార్,చెంగయ్య తదితరులు రాచపాలెంలోని సర్పంచ్ రూబెన్ స్వగృహానికి చేరుకుని ప్రకాశం మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు.అనారోగ్య కారణాల వల్ల గ్రామ సర్పంచ్ రూపం తండ్రి ప్రకాశం గురువారం సాయంత్రం మృతి చెందారు.ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న వైసిపి నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సర్పంచ్ రూబెన్ కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఈ సందర్భంగా వైసీపీ నియోజవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్ భరోసా ఇచ్చారు.

# కంటైనర్ లారీ బోల్తా -వ్యక్తి మృతి



పెళ్ళకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 28.

నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారి మార్గంలో టెంకాయతోపు గ్రామం వద్ద కంటైనర్ లారీ బోల్తా పడడంతో బాతులు కాపరి చలంచర్ల రామయ్య(58) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు వివరాలు. రాజమండ్రి నుండి బెంగళూరు వెళుతున్న కంటైనర్ లారీ మార్గం మధ్యలో టెంకాయతోపు గ్రామం వద్ద ముందు వెళుతున్న లారీని అధికమించే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు ఢీకొని అదుపుతప్పి రోడ్డు ప్రక్కన సైకిల్ పై వెళుతున్న బాతుల కాపరి రామయ్య పై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రామయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నాయుడుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సంగమేశ్వర రావు, పెళ్లకూరు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు రామయ్య వేగూరు రామాపురం గిరిజనకాలనీ, కోవూరు మండలం, నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శివ,పార్వతుల కళ్యాణం





## సగుటూరులో శ్రీ బాల అమృత మృత్యుంజయశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### చెరుకూరు వరాహల రాధాకృష్ణ, చిల్లకూరు దక్షిణామూర్తి.

### ఉభయకర్తలుగా నాదెండ్ల వెంకటేశ్వర్లు, పుత్తూరు వేణయ్య ఆచారి

### అన్నదాన కర్తలుగా అడుసు మల్లి రవీంద్ర నాయుడు

### ఆలయ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 28:

మండలంలోని సగుటూరు గ్రామంలో శ్రీ బాల అమృత మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలలో భాగంగా శుక్రవారం ఆలయ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు ఆధ్వర్యంలో పేద పండితులు శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లను మేల్కొల్పి సుప్రభాత సేవలను నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మండపంలోకి తీసుకుని వచ్చారు. వేద పండితులు శివపార్వతుల కు శాస్త్రోక్తంగా కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు ఆల యంలో మహాశివరాత్రి దీపాలను వెలిగించి శివపా ర్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన చెరుకూరు వరాహల రాధాకృష్ణ, చిల్లకూరు దక్షిణామూర్తిల గోత్రనామాలతో ఆలయ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సగుటూరు గ్రామానికి చెందిన నాదెండ్ల వెంకటేశ్వర్లు, పుత్తూరు వేణయ్య ఆచారి వారి కుటుంబ సభ్యులు ఉభయ కర్తలగా వ్యవహరించారు. అనంతరం గ్రామానికి చెందిన అడుసు మల్లి రవీంద్ర నాయుడు 500 మంది గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామివారి కళ్యాణం విజయవంతం చేసినందుకు గ్రామస్తులకు ఆలయ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిలమానుచేనులో ఘనంగా సైన్స్ దినోత్సవం వేడుకలు





## హెచ్ఎం పి అనసూయ

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 28:

మండలంలోని చిలమానుచేను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం శుక్రవారం హెచ్ఎం పి అనసూయ ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటం కు హెచ్ఎం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన, వకృత్వం, సైన్స్ ఎగ్జిబిషన్, చార్ట్ ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలను ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ సీవీ రామన్ సైన్స్ పరిశోధనలో చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జే శ్రీనివాసులు, సిహెచ్ ప్రసాద్, సిహెచ్ మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్, ఎస్ టి సాహిద్, ఎస్కే జరీనా, పి లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూపురేఖలను మార్చే అత్యంత గొప్ప బడ్జెట్ ఎం మహేష్ స్వేరో,జనసేన చిత్తూరు జిల్లా



ఐరాల, ఫిబ్రవరి 28 స్వర్ణసాగరం

ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందని చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఎం. మహేష్ స్వేరో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, వాటన్నిటిని అధిగమించి అప్పులు కుప్పగా మార్చిన గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ అన్ని రంగాల అభివృద్దే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క రంగానికి నిధులను కేటాయిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరును కొనియాడారు. ఈ బడ్జెట్ కేటాయింపులో ప్రతి ఒక్క రంగం అభివృద్ధి చెందేలా చొరవచూపారని,అన్ని తరగతుల వారు అభివృద్ధి దిశగా ఎదిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, రాష్ట్ర ప్రజలు ఎదుగుదల వైపు అడుగులు వేసేలా చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు తదితర మంత్రి వర్గానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కోరుతుందని,రాష్ట్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

# కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ముందు లొంగిపోయిన మావోయిస్టు సభ్యులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 : కామారెడ్డి జిల్లా ఎస్పి సింధు శర్మ, ఎదుట నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన అజ్ఞాతం లో వున్న ఇద్దరు సభ్యులు శుక్రవారం లొంగిపోయారు. ఎస్పీ సింధు శర్మ వెల్లడించిన వివరాల ప్రకారం పలు హింసాత్మక ఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొని లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టు సభ్యులు పోరు వద్దు ఊరు ముద్దు ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి.లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్న. జిల్లా ఎస్పి సింధు శర్మ.శుక్రవారం నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని వెల్లడించారు. పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని ఈ ఇరువురి మావోయిస్టులు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఎదుట జిల్లా పోలీసు కార్యాలయంలో లొంగిపోయారన్నారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులు గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ వయస్సు36కులం ఎస్ టి నాయకపోడ్ ఛెర్ల గ్రామం, జిల్లా బద్రాద్రి కొత్తగూడెం.టెక్నికల్ టీం మెంబర్. ఇతను 2022 సంవత్సరంలో హిడ్మా నాయకత్వంలోని సిపిఐ మావోయిస్టు పి ఎల్ జి ఏ మొదటి బెటాలియన్ లో పార్టీ మెంబర్ గా చేరారు. పార్టీ లో కావలసిన వస్తువులను సరపరా చేసేవాడు. ఇలా రెండు సంవత్సరాలు అనంతరం ఇంటిలో అనేక మార్పులు జరిగిన సందర్భంలో వివిధ పోస్టులకు ఎంపికై 2024 ఇతడిని టెక్నికల్ టీం మెంబర్ గా తీసుకున్నారు. అ తరువాత నుండి ఇతను అజ్ఞాతము లోకి వెళ్ళి బెటాలియన్ లో టెక్నికల్ టీం మెంబర్ గా కొనసాగుతున్నాడన్నారు. అలాగే విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ ఈ క్రింద తెలిపిన ఎనకౌంటర్ లలో మరియు సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ పై దాడిలో పాల్గొన్నాడు. వీరిద్దరూ అనేక నిషేధిత కార్యక్రమాల్లో పాల్గొని మావోయిస్టు కార్యక్రమాల్లో పాల్గొన వద్దని నిర్ణయించుకుని, జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో హాయిగా జీవనం సాగించాలని నిర్ణయించుకుని పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలిపారు.నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సిద్దాంతల పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరిన ఈ ఇద్దరూ సభ్యులు పార్టీ లో జరుగుతున్న అర్థం లేని హింస, సిద్దాంతా లేమీ మొదలగు సంఘటనలను చూసిన తర్వాత, వారికి పార్టీ పై ఉన్న భ్రమలు తొలిగిపోయి, వాస్తవాన్ని గ్రహించినారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరం అయి, పతనము అంచున ఉన్నదని, ఛత్తీస్ గఢ్ లో జరుగచున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకున్నారు.ఈ దశలో పార్టీ లో కొనసాగడం సరైనది కాదని గ్రహించి పోలీసు వారి ఎదుట లొంగిపోవటానికి వచ్చారు. ఛత్తీస్ గఢ్ లో చాలా మంది మావోయిస్టు లు, మిలీషియ సభ్యులు మరియు సానుభూతి పరులు పార్టీ ని వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళి పోతున్నారని, వీరి ద్వారా తెలిసింది. కామారెడ్డి జిల్లా అజ్ఞాత యు జి మావోయిస్టుల వివరాలు కామారెడ్డి జిల్లా నుండి 5 గురు మావోయిస్ట్ లు అజ్ఞాతములో ఉన్నారు.

# జర్నలిస్ట్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 28

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు.రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం హుజూర్ నగర్ నియోజకవర్గలో బైక్ మీద నుండి వెళ్తుండగా ఇటుక రాయి ఎక్కి స్కిడ్ అయి కిందపడి కాలికి బలమైన గాయంతో చికిత్స పొందుతూ తన ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న



ఎం జె ఎఫ్ సూర్యాపేట సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ ను పరామర్శించారు,ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు,బంక వెంకట్ రత్నం,పిడమర్తి గాంధీ,జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య,తోటపల్లి నాగరాజు,హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర,నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు అనుసరించి వాహనాలు నడపండి

### రహదారి భద్రత మనందరి భాధ్యత రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ప్రతి వాహనదారుడు పోలీసులకు సహకరించాలి

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తున్నందున ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఉత్తర్వులు మేరకు ట్రాఫిక్ సిఐ పై పాండురంగారావు పెరిగిన ట్రాఫిక్ చలాన్ గురించి ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో తెలియచేసారు. తేది 01.03.2025 నుండి కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. (ఉదాహరణకు గతంలో శిరస్త్రాణ (హెల్మెట్) లేకుండా వాహనాన్ని





నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000 రూపాయలు, అదేవిదంగా అన్నిరకాల చలనాలు పెరిగినాయి.) లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మరియు మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమని, ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుం దన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజలను కోరడమైనది. ఈ మీడియా సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐలు డి. శ్రీనివాసరావు, నజీర్ భాష, మాల్యాద్రి, అస్లాం సిబ్బంది ఉన్నారు.

# సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్పీ ఏ.ఆర్.దామోదర్







ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

పోలీసు శాఖలో చేరి దాదాపు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అమూల్యమైన సేవలు అందించి పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు పొందుతూ శుక్రవారం పదవీ విరమణ పొందిన జిల్లా ఆర్మ్డ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నహెడ్ కానిస్టేబుల్ కె.డేవిడ్ రాజును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని, సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ఆనందదాయకమని, విధి నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఆర్మ్డ్ విభాగంలో కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనంతర జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆనంద ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. భవిష్యత్లో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్సన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఏ ఆర్ ఎస్పై తిరుపతి స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు బాధ్యతగా నిర్వహించాలి

చంద్రశేఖరపురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:



అంగన్వాడీ కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవకృపావరం తెలిపారు. స్థానిక ఒడియ రాజుల నగర్ లోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణలో సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కూడా ఆధార్ కార్డులు తీయించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాక్టివ్ సూపర్వైజర్ సరళ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలకు 'చిల్లు'

### ఇది అంకెల గారడి బడ్జెట్

### రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:



రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025%–%2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి అని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో దానికి రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో లక్షలాదిమంది మహిళలను బాబు ఎప్పట్లానే మోసం చేశారన్నారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని,బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని ఈ బడ్జెట్ తో మరోమారు రుజువైందని,ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

# సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:





సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించ బడుతున్నట్లు జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్ మధుసూదన్ రావు అన్నారు. జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఆదేశాలు మేరకు శుక్రవారం కనిగిరి పట్టణంలోని శంఖవరం సచివాలయం పరిధిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలను నిర్మూలిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులు నుండి రక్షణ పొందుదామని తెలియజేశారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా నీరు నిల్వ ఉన్న పాత్రలు, తొట్లు ఓవర్ ట్యాంకులపై మూతలు ఉంచాలన్నారు. పాత టైర్లు తాగి పడేసిన కొబ్బరి బొండాలు సీసాలు వాడకుండా వదిలేసిన రోళ్ళల్లో నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ గ్యాస్ పైపులు పై జాలీలు అమర్చాలని సూచించినారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు అధికారి రామాంజనేయులు, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, సానిటరీ సెక్రెటరీ రమణయ్య, సచివాలయం ఏఎన్ఎం శైలజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

# శాస్త్రవేత్తలుగా ఎదగండి





స్వర్ణసాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 28 :

ఎస్.వి.ఎస్.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.కళాశాలలోని సైన్స్ విభాగాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎల్ బి శంకర్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు.ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు.ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ వి.రాజా మాట్లాడుతూ రామన్ జీవిత చరిత్రను గుర్తు చేస్తూ పరిశోధనలు వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి విక్టోరీ రాణి మాట్లాడుతూ యువత ఎదగడానికి సైన్స్ ఉపయోగించుకోవాలని విద్యార్థులను కొర్యారు.వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగినది.డాక్టర్ జె సుబ్రమణ్యం వందన సమర్పణతో కార్యక్రమం ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్ శ్రీనివాస్,సుబ్రహ్మణ్య శాస్త్రి,ఉషారాణి,మధుబాబు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన దద్దాల శ్రీలేఖ



వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ డాటర్ ఆఫ్ శ్రీనివాసులు శైలజా నేడు విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ మెడిసిన్ పూర్తిచేసే నేడు హనరబుల్ చీఫ్ గెస్ట్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ గారి చేతుల మీదుగా నేడు డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా వారి అన్న వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అభినందనలు తెలిపారు. అలానే పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎక్సైజ్ శాఖ దాడులు - అక్రమ మద్యం పట్టివేత

దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

దర్శి ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధి లోని 5 మండలాల పరిధిలోని 23 మద్యం షాపులలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవక తవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుందని, ఎం ఆర్ పి రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం గాని, వ్యాపార గంటల కంటే ముందు షాపులు తెరవడం గాని, రాత్రి 10 గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం గాని, షాపు లలో లూజు గా మద్యం అమ్మడం గాని జరుగుట లేదని, కానీ గ్రామాల లో అక్కడక్కడ అనధికార మద్యం విక్రయాలు (బెల్టు షాపు) జరుగుతున్నట్లు మాకు సమాచారం ఉందని, వీటి పై ప్రతి రోజు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రస్తుత మద్యం పాలసీ లో గత నాలుగు నెలల కాలంలో బెల్టు షాపులు పై దాడులు చేసి సుమారు 60 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 60 మంది వ్యక్తుల పై కేసులను నమోదు చేయడం జరిగిందని, సుమారు 700 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

# శంకర్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన ఆకుపాటి

పామూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:



పామూరు పట్టణమునకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు దంతుల శంకర్ అనారోగ్య బారినపడ్డారు. ఈసందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం, పామూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ యం.పి.టి.సి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ రూ.5,116 లు ఆర్థిక సహాయంను మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతులమీదుగా రూ.5,116(ఐదు వేల నూట పదహార్లు) డి.శంకర్ కి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు యస్.డి అమీర్ బాబు,టిడిపి మండల క్లస్టర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నీరుకట్టు రసూల్, ఉప్పల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాలను ఎక్సైజ్ శాఖ దాడులు - అక్రమ మద్యం పట్టివేత



దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

దర్శి ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధి లోని 5 మండలాల పరిధిలోని 23 మద్యం షాపు లలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవక తవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుందని, ఎం ఆర్ పి రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం గాని, వ్యాపార గంటల కంటే ముందు షాపులు తెరవడం గాని, రాత్రి 10 గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం గాని, షాపు లలో లూజు గా మద్యం అమ్మడం గాని జరుగుట లేదని, కానీ గ్రామాల లో అక్కడక్కడ అనధికార మద్యం విక్రయాలు (బెల్టు షాపు) జరుగుతున్నట్లు మాకు సమాచారం ఉందని, వీటి పై ప్రతి రోజు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రస్తుత మద్యం పాలసీ లో గత నాలుగు నెలల కాలంలో బెల్టు షాపులు పై దాడులు చేసి సుమారు 60 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 60 మంది వ్యక్తుల పై కేసులను నమోదు చేయడం జరిగిందని, సుమారు 700 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

బెల్టు షాపులు పై దాడులలో భాగం గా... అక్రమ మద్యం అమ్మకాలను నిరోదించుటలో భాగంగా దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రఘు సత్యనారాయణ ఆధ్వర్యములో శుక్రవారం ముండ్లమూరు మండలములోని మక్కెనవారిపాలెం గ్రామములో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 10 విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడమైనది. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, నాగరాజు, ఎస్. శ్రీనివాసులు పాల్గొనటము జరిగినది. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసి నట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది ఆయన తెలిపారు.నిరోదించుటలో భాగంగా దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రఘు సత్యనారాయణ ఆధ్వర్యములో శుక్రవారం ముండ్లమూరు మండలములోని మక్కెనవారిపాలెం గ్రామములో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వెంకటేశ్వర్లు అను వ్యక్తి వద్ద నుండి 180 యం.యల్ పరిమాణము గల 10 విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడమైనది. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, నాగరాజు, ఎస్. శ్రీనివాసులు పాల్గొనటము జరిగినది. గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసి నట్లయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది ఆయన తెలిపారు.

# పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శినామాల నాగార్జున

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

రాష్ట్రవ్యాప్తంగా రేపటినుండి ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. అందులో భాగంగానే ధర్మవరం పట్టణంలో పరీక్షలు రాసే ఇంటర్ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా వేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాట్లు చేయాలని, వైకల్యంతో ఉన్న విద్యార్థులకు పరీక్ష రాసే తోడ్పాటును ఏర్పాట్లు చేయాలని , పరీక్ష కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని తదితర సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అనిల్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు శ్రీనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు అమన్, నాయకులు సిద్ధిక్ పాల్గొన్నారు.

# ఆటో మరియు ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

అమరాపురం మండల పరిధిలోని ఉదుగురు గ్రామ హేమావతి రోడ్డులో ఉన్న ఓవర్ ట్యాంక్ సమీపంలో ఇదే మండలానికి చెందిన వీ అగ్రహారం గ్రామవాసి జగదీష్ (50) హేమావతి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు తన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో మినరల్ వాటర్ సప్లై ఆటో ఏపీ 39 యు జెడ్ 5103 నంబరు గల వాహనం ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతిచెందినట్లు ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మృతుని యొక్క వాహనాన్ని ఢీకొట్టగా మృతునికి చికిత్స నిమిత్తము అమరాపురం పరీక్షించి అప్పటికే చనిపోయినాడు అని, తన కుమారుడు మంజునాథ కు రక్త గాయాలైన,నిర్ధారించినారని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసుకొన్నట్లు వారు తెలిపారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే బడ్జెట్

**సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్**

**వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్**

**పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత**

**వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్ రూపొందించారని పేర్కొన్నారు. పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని ఈ బడ్జెట్ తో రాష్ట్రం సస్యశ్యామలంమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో గేమ్‌ఛేంజర్ అవుతుందన్నారు. వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నిం పుతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



నేతృ త్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవె న్యూ లోటు, ద్ర వ్య లోటు తగ్గించే చర్యలు చేప ట్టింది. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉంది. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియచేస్తుంది. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాము.

గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటుంది జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. రాష్ట్ర బడ్జెట్లో గుంటూరు ఛానల్ కు నిధులు కేటాయింపు పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ కోసం టిడిపి ప్రభుత్వం 2014-19 మధ్యలోనే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి పనులను పూర్తిగా నిలిపివేసింది. మళ్లీ తాజాగా కూటమి ప్రభుత్వం నూతనంగా డి పి ఆర్ లు తయారు చేయించి, నిధులు కేటాయింపులు చేసింది. రాష్ట్రంలో అధికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ గుంటూరు ఛానల్ రూ. 100 కోట్లు భూ సేకరణకు, విస్తరణకు రూ. 300 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారు. ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్, నారా లోకేష్ నిమ్మల రామానాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

# నాటు సారా నిర్మూలన పై అవగాహన సదస్సు

మడకశిర ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రావ్

గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

మడకశిర ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గుడిబండ మండలంలోని జి ఎస్ తండా లో ఈరోజు అనగా శుక్రవారం నాడు నవోదయ 2.0 కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సతీష్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావ్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ మరియు ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్దమనుషులు పాల్గొనడం అయినది. ఈ కార్యక్రమంలో నాటు సారా నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించి, నాటు సారా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాటు సారాయి తాగడం వలన కలిగే అనారోగ్యం గురించి తెలపడం అయినది. అలాగే జిఎస్ తాండ ను సారా రహిత గ్రామము గా చేస్తామని ఆ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు తెలిపారు. అని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొన్నా ఎక్సైజ్ సీఐ

మడకశిర , స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:



మడకశిర నియోజకవర్గం పరిధిలోని కోట క్రాస్ వద్ద ఈ రోజు ఉదయం వాహనాల తనిఖీ చేయుచుండగా దేహరహాట్టి గ్రామ వ్యక్తి అయిన ఎన్ నాగేంద్ర కర్ణాటక మద్యం పాకెట్ లను రవాణా చేయుచుండగా ఆపుదల చేసి అతని వద్ద నుండి 115 పాకెట్లు ఒరిజినల్ ఛాయిస్ కర్ణాటక మద్యం మరియు హీరో స్పెండర్ ప్లస్ స్వాధీనం చేసుకొని అతనిని మడకశిర మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరిచగా అతనిని రిమాండ్ కి పంపడమైనది. అని ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రావ్, ఎస్సై శంకర్ తెలిపారు. విరి వెంట హెడ్ కానిస్టేబుల్ అనిల్ కుమార్, కానిస్టేబుల్ రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శ్రీ నారాయణస్వామి ఆదాయం రూ.27,95,012

చంద్రశేఖరపురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 28:



చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు పోస్ట్ మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానమునకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భముగా మొత్తం రూ.27,95, 012లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వార్లు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే రూ.4,02,555లు ఆదాయం పెరిగినట్లు తెలిపారు హుండీ ద్వారా ఆదాయం రూ.16,86,692 టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.2,83,280 లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.2,42,910 అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.2,93,717 మహాప్రాకార నిర్మాణమునకు విరాళంల ద్వారా ఆదాయం రూ.1,07,717 ఉభయ దాతల విరాళములు రూ.1,80,696 లు వచ్చినట్లు తెలిపారు మహాశివరాత్రి పండుగను దిగ్విజముగా జరుపుకొనుటకు సహకరించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి గ్రామస్తులకు, పోలీసు వారికి, వివిధ శాఖల డిపార్ట్మెంట్ వారికి, మీడియా వారికి, ఆలయ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వి. ఉష, కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కోతలు విధించే బడ్జెట్ గా ఉంది

వైఎస్ఆర్సిపి అధికార ప్రతి నిధి ఆనంద రంగారెడ్డి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28



ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ సంక్షేమానికి కోతలు విధించే బడ్జెట్ గా ఉందని వైయస్సార్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ లో అనేక పథకాల ప్రస్తావనే లేదని అన్నారు. భరోసా పింఛన్లు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో వయసు తగ్గించి పింఛన్లను ఇస్తామని పదేపదే ప్రచారం చేసి ఓట్లు దండు కొని ఆ విషయం పూర్తిగా విస్మరించారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ పొందుతున్న పురుషులు మరణిస్తే వెంటనే వితంతువులైన వారి భార్యలకు పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఒక్క పింఛన్ కూడా వితంతువులకు బదిలీ చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుత కేటాయింపులు గమనిస్తే కొత్త పింఛన్ల తో పాటు ఉన్న పింఛన్లను కూడా కోత విధించే విధంగా ఉందని ఉదాహరించారు. సూపర్ సిక్స్ తో పాటు ఎన్నికల సమయంలో ను అంతకుమునుపు కూటమి పార్టీలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పట్టించుకోవడంలేదని ఈ బడ్జెట్ ప్రస్ఫుటం చేస్తుందని పేర్కొన్నారు.

# ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ సూపర్ సిక్స్ హామీలకు 'చిల్లు'

- రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28 :




రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025%-%2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి. అని వైసీపీ మడక శిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప అన్నారు. మరోసారి చంద్ర బాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని ఈరలక్కప్ప మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో దానికి రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో లక్షలాదిమంది మహిళలను బాబు ఎప్పట్లానే మోసం చేశారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఈరలక్కప్ప అన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ గడువు మార్చి 31 వరకు పెంపు

**ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ పరిశలన**

**మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్**

చంద్రశేఖరపురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 28:

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మార్చి 31వ తేదీ వరకు గడువు పొడగిచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని అంబవరం కొత్తపల్లి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి రైతులతో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గడువు పెంచడం జరిగిందని కావున ఇంకా చేపించుకోవలసిన టువంటి రైతులు వచ్చి రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం అసైన్మెంట్ ల్యాండ్స్, డీకే పట్టాలు, ఇనాం లాండ్స్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రావడం లేదని అవి త్వరలో



ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించడం జరిగింది, అలాగే రబీ సీజన్లో సాగు చేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. రైతులందరూ పంట నమోదు చేసినటువంటి వివరాలను రైతు సేవా కేంద్రం నందు పరిశీలించి మీరు వేసిన పంట వివరాలు నమోదు చేసిన వివరాలు సరిపోయినట్లయితే తంబు వేసి ధ్రువీకరించవలెనని తెలిపారు. పంటల బీమా లో రైతు వాటా డబ్బులు కట్టినటువంటి రైతులు అందరూ నోటిఫైడ్ పంటలు సాగు చేసినట్లయితే పంట నమోదులో పేరు ఉందో లేదో ఒకసారి వెరిఫై చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పంట నమోదు మరియు ఈ కేవైసీ వేయడానికి చివరి తేదీ మార్చి 3 తేదీలోపు పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# మానవాళి అన్ని సమస్యలకు పరిష్కారం చూపేది సైన్సే

**ధర్మవరం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:**

ధర్మవరం మానవాళి అన్ని సమస్యలకు పరిష్కారం చూపేది సైన్సే అని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ విక్రాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరేంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పరిణామక్రమంలో మానవ జీవితానికి, సైన్సుకు విడదీయ రాని బంధం వుందనీ, మానవ వికాసం సైన్సుతోనే సాధ్యమయిందన్నారు. ఇదంతా పరిశీలన, స్వీయ రక్షణ, అనుభవాల సమ్మిళితంగా కొనసాగిందన్నారు. ఆదిమ మానవుని జీవితం ఆహారానికై వేట, దాహం తీర్చుకోడానికి నీటి వనరుల అన్వేషణ ఆపై సేద తీరడానికి ఓ చోటు చూసు కోవడంతో ఆరంభమైందన్నారు. ఆ క్రమంలో పరిసరాల పరిశీలన అనుకూల వాతావరణ పరిస్థితుల పై అవగాహన ఏర్పడి ప్రకృతి సిద్ధమైన పగలు ,రాత్రి అనుభవంతో పగలు ఆహారానికి శ్రమించి, రాత్రి విశ్రమించే విధానాన్ని ఏర్పాటు చేసుకున్నాడన్నారు. ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, పిడుగులు, బడబాగ్నిలను చూసి మొదట్లో భయపడ్డాడనీ, ఆ



తరువాత వాటినుండి రక్షణ ఏర్పాట్లు చేసుకున్నాడన్నారు. అందుకే ప్రతీ పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్నీ కలిగి ఉండాలని, పౌరుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రభుత్వం బాధ్యత అనీ మన రాజ్యాంగంలోని 51 అధికరణంలో పొందుపరచుకున్నామన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ ప్రతి ఏటా శాస్త్ర, సాంకేతికతల ప్రచారానికి, శాస్త్రీయ దృక్పథం ప్రచారానికి ఫిబ్రవరి 28 న జాతీయ సైన్సు డే ను దేశవ్యాప్తంగా జరుపు కుంటున్నామన్నారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ %ళ%(ఎన్.సి.ఎస్.టి.సి.) ప్రస్తుత ఎన్.ఓ.ఎస్. టి.సి%ఠి% 1986లో, ఫిబ్రవరి 28ని నేషనల్ సైన్స్ డేగా (నిర్దిష్టంగా నిర్ణయించి) గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరగా, 28 ఫిబ్రవరి 1928న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్" రామన్ ప్రభావం" అనే దృగ్విషయం కనుగొన్నందుకు గుర్తుగా భారత ప్రభుత్వం జాతీయ సైన్సు డే ను ప్రకటించిందన్నారు. తదుపరి డాక్టర్ ఆదిశేషు చేసిన మ్యాజిక్ విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సూర్య స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర బాబు, జెవివి లోకేష్, ఉపాధ్యాయులు ప్రభావతి, జాహ్నవి, శీనా, శ్యామల, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజ్ఞానాలు కు సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి




**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:**

విద్యార్థులకు విజ్ఞానం సైన్స్ ప్రదర్శన వల్ల ఎంతగానో ఉపయోగపడతాయని కరెస్పాండెంట్ సీతాపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సైన్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా శంకర్ నాయుడు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి, సైన్స్ డే ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాలైన విజ్ఞాన శాస్త్ర నమూనాలను చూసి సైన్స్ డే గురించి వారు పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ ప్రదర్శనలో ప్రతిభా ఘనపరిచిన వారికి బహుమతి ప్రదానాన్ని పంపిణీ చేశారు. అనంతరం సీతాపతి రావు, శంకర్ నాయుడు మాట్లాడుతూ చదువుతోపాటు జనరల్ నాలెడ్జ్ కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని, తీరితోపాటు ప్రాక్టికల్ కూడా ప్రాధాన్యత చాటుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భువనేశ్వరి దేవి, వాసవి, కుళ్లాయమ్మ, సాజిదా, మంజుల దేవి, శైలజ, లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## మడకశిరలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28**

శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని పెనుగొండ రోడ్డులో శుక్రవారం చిరంజీవి యువత నియోజక వర్గ నాయకులు వెంకటేష్ గుప్తా జనసేన కార్యాలయాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి జనసేన కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రంగస్వామి, మంజు, నాగరాజు సురేంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక విద్యార్థి సైన్స్ పై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

**ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**



**తొర్రూర్ డివిజన్ ఫిబ్రవరి 28 :** మండలంలోస్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింపజేసి , సైన్సు రంగోలి, ఉపన్యాసము, వ్యాసరచన, డ్రాయింగ్ మరియు క్విజ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె . లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, చుట్టూ పరిసరాలను పరిశీలించి గుర్తించిన సమస్యలకు సులువైన పరిష్కారాలు కనుగొనాలని, గొప్ప గొప్ప శాస్త్రవేత్తల గురించి తెలుసుకోవాలని భవిష్యత్తులో ప్రతి విద్యార్థి గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డి .యాకస్వామి, డి.చంద్రమౌళి, కే.జ్యోతి, పి. శ్రీనివాస్, ఏ.జ్యోతి, ఎం రేణుకా దేవి, టి. నిర్మల, ఎం. విజయ, అలాగే ఉపాధ్యాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, బ్రహ్మానందరెడ్డి జడ్జిలుగా అనిల్ కుమార్ రెడ్డి, సోమనాథరాజు, శంకర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందన్నారు.

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న వైసీపీ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప



**అమరాపురం ఫిబ్రవరి 28 స్వర్ణ సాగరం**

అమరాపురం మండలం ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హేంజరు సిద్దేశ్వర స్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప దర్శించుకున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈరలక్కప్పతో పాటు మోరుబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి, హేమావతి సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు మంజునాథ్ తదితరులు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. మహా మంగళారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఆలయ అర్చకులు స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అగ్నిగుండంను సందర్శించుకుని ధూపం వేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. వీరి వెంట అమరాపురం మండల ఎంపీపీ ఈరన్న, మోరుబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ఎంపీటీసీ కంచప్ప, ఓ నరసింహామూర్తి, అర్ నరసింహారాజు, మంజునాథ్, మురళి, నంజుండప్ప,రంగనాథ్, సోషల్ మీడియా సభ్యులు చంద్ర, గోవిందప్ప, మారుత్ ఖాన్, చిత్తయ్య, మంజునాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు




**కోటపతినిధి :** చదువులో అత్యున్నత ప్రతిభా పాఠవాలు ప్రదర్శిస్తున్న 25 మంది విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందించారు. కోట పట్టణంలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25వ ఉత్తమ విద్యార్థుల అభినందన ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నెల్లూరు సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా ప్రోత్సాహ బహుమతులు విద్యార్థులు అందుకున్నారు.ఈ సందర్భంగా నెల్లూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యలో ప్రతిభ చాటుతున్న పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సుబ్రమణ్యం కోరారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. 25 ఏళ్లుగా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదు బహుమతులను అందజేయడం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు . అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఇటీవల గణతంత్ర అవార్డును తీసుకున్న పాఠశాల పీడీ వలి అహ్మద్ ను పాఠశాల సిబ్బంది సత్కరించారు.ఈ కార్యక్రమంలో కోట, వంజివాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు ఉదయ్ భాస్కర్, నాగయ్య, ఆవుల సుబ్బయ్య, వెంకటేశ్వర్లు , డ్రాయింగ్ ఉపాధ్యాయులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ SK హజీర, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 :** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభ రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోబెల్ గ్రహీత సి.వి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్ నిత్య జీవితానికి ముడిపడి ఉందని మూఢనమ్మకాలకు చోటు లేదని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మొత్తం 48 ప్రదర్శనలను ప్రదర్శి ంచడం జరిగింది.భౌతిక, రసాయన, శాస్త్రాలకు సంబంధించిన 36 మరియు జీవశాస్త్రం సంబంధించిన 12 ప్రదర్శనలను, విద్యార్థులు ఆసక్తిగా ప్రదర్శించి, వివరించడం జరిగింది.

## 12వ పి ఆర్ సి కోసం, ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలి

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:**



విద్యారంగ బలోపేతానికి బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని వారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతము నిధులు కేటాయించాలని, కొఠారి కమిషన్ చెప్పిన దానిని పట్టించుకోకుండా, రాష్ట్ర ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశపెట్టిన బడ్జెట్లో పాఠశాల విద్యాశాఖకు 9.86 శాతము మాత్రమే నిధులను కేటాయించడం పట్ల,12వ పిఆర్సి కోసం ఆర్థిక బకాయిల చెల్లింపుల కోసం నిధులు లేకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా తక్కువ కేటాయింపులు చేయటం వల్ల ప్రభుత్వ విద్యా రంగబాధ్యత నుంచి ప్రభుత్వం వైదొలగుతున్నదనే భావన ఏర్పడుతున్నదని, కాబట్టి బడ్జెట్లో 20 శాతము నిధులు పాఠశాల విద్యకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 31,805 కోట్లు మాత్రమే కేటాయింపు చేసింది అని, ఈ నిధులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఏమాత్రం సరిపోవని, గత ప్రభుత్వం పాఠశాల విద్యను విచ్ఛిన్నం చేసిందని, ఈ ప్రభుత్వం అయినా పాఠశాల విద్యను అభివృద్ధి చేస్తుందని భావించామని, కాని బడ్జెట్లో నిధుల కేటాయింపు చూస్తే గత ప్రభుత్వ బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. బడ్జెట్లో 12వ పిఆర్సి, ఆర్థిక బకాయిలు చెల్లింపు ఊసు కూడా లేకపోవడం పట్ల యుటిఎఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది అని తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి దేవి కి విశేష పూజలు

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28**



మండల పరిధిలో కె శివరం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి ఇదే గ్రామానికి చెందిన యజమాన్ గవియప్ప వంశస్తరు వారి కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో ఈ రోజు ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మి దేవి అమ్మవారికి పట్టు చీరలు సమర్పించి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మ వారి తీర్థప్రసాదాన్ని భక్తులకు వినియోగం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి దేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవి దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్ కె రంగనాథ్, తళువార్ పాండురంగప్ప కుమారుడు రంగనాథ్, ఈడిగ తిమ్మయ్య, యజమాన్ అర్బెళ్ళు రంగప్ప కుమారుడు హనుమంతరాయప్ప, ఉప్పర శివన్న, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అర్ నరసింహామూర్తి, గోవింద్, గవియప్ప వారి గంగప్ప, యజమాన్ గవియప్ప వంశస్తరు, నాగేష్, అర్చకులు పాండురంగప్ప, కాలనీ అన్నదమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:**

ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రోడ్డు నందు ఎల్ జి షోరూం పక్కన జనసేన పార్టీ నాయకులు సరితాళ దస్తగిరి నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి గూగూడు కుల్లాయి స్వామి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్లాంటును ప్రారంభించిన వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్ ఉపయోగపడాలని ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకుని అధునాతన సాంకేతికతతో నీటి శుద్ధి ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

## రంజాన్ సెహరీ ఇఫ్తార్ సమయం తెలిపే చార్ట్ ఆవిష్కరణ

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:**



ధర్మవరం పట్టణంలోని లోని కోటలో ఉన్నటువంటి మద్రస–ఏ–కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ గ్రామాల ప్రజల కోసం 2025 రమజాన్ సెహరీ ,ఇఫ్తార్ సమయాన్ని తెలిపే చార్ట్ ను పట్టణ ముస్లిం ప్రముఖులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం ప్రముఖులు మదీనా మజీద్ ముత్తువల్లి జనాబ్ నాగూర్ హుస్సేన్, జనాబ్ అబ్దుల్ రవూఫ్ ముత్తువల్లి మస్జిద్–ఏ–ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ మారుతి నగర్, జనాబ్ ముఖ్తార్ మాజీ జనరల్ సెక్రెటరీ మస్జిద్–ఏ– ఖాదిరియ దర్గా నగర్ ఇమామ్ సాహబ్ మస్జిద్–ఏ–ఖాదిరియ, చేతులు మీదుగా మద్రస–ఏ–కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఉమర్ ఫారూఖ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ యొక్క దయా వల్ల అందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాలతో రమజాన్ నెల గడపాలని అల్లాహ్ నీ ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ‘రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో’

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



## మనసు మార్చుకుంటున్న వీరమల్లు ?

ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చిలోకి అడుగుపెట్టబోతున్నాం. ముందు నుంచి చెబుతూ వచ్చిన ప్రకారమైతే హరిహర వీరమల్లు విడుదలకు ఇంకో 27 రోజులు మాత్రమే ఉంది. ఇంకొంత షూట్ బాలన్స్ ఉందని టాక్. పవన్ కళ్యాణ్ మరో నాలుగైదు రోజులు డేట్స్ ఇస్తే అయిపోతుందట. కానీ ఆరోగ్యం, అసెంబ్లీ సమావేశాలు తదితర కారణాలు స్పీడ్ బ్రేకర్స్ లా మారాయి. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం వీరమల్లు రావడం అనుమానంగానే ఉంది. అందుకే మార్చ్ 28, 29 రావాలని ఫిక్సయిపోయిన నితిన్ రాబిన్ హుడ్, సితార సంస్థ మ్యాడ్ స్క్వేర్ రెండూ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచే పనిలో పడ్డాయి. ఒకవేళ వీరమల్లు వాయిదా తప్పని పక్షంలో ఏప్రిల్ 11, 18 రెండు తేదీలను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అనుష్క ఘాటీ కనక మూడో వారం నుంచి తప్పుకుంటే ఆ డేట్ సానుకూలంగా ఉంటుంది. కానీ ప్రస్తుతానికి యువి క్రియేషన్స్, దర్శకుడు క్రిష్ పోస్ట్ పోన్ గురించి ఎలాంటి సూచనలు ఇవ్వడం లేదు. నిర్ణయం మార్పు లేదనే తరహాలోనే సంకేతం ఇస్తున్నారు. ఒకవేళ పదకొండు అనుకుంటే కేవలం రెండు వారాల సమయం సరిపోతుందా అంటే ఠక్కున చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటిదాకా టీజర్, రెండు లిరికల్ వీడియోస్ మాత్రమే వచ్చాయి. అసలైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు. సో ఏదో ఒకటి నిర్మాత ఏఎం రత్నం టీమ్ నుంచి అఫీషియల్ నోట్ రావడం అవసరం. ఒకవేళ మార్చి 28 అనుకుంటే పబ్లిసిటీ ప్లాన్ మార్చుకోవాలి. లేదంటే మారిన సంగతిని ప్రకటించాలి. హైప్ విషయంలో ఇంకా వెనుకబడే ఉన్న హరిహర వీరమల్లు ఓపెనింగ్స్ పరంగా ఫ్యాన్స్, జనసేన వర్గాల నుంచి మద్దతు పుష్కలంగా ఉంటుంది.

‘రజినీకాంత్ కూలీ మూవీ..
అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో’
టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



## కళ్యాణ్ రామ్ 21 ఆలస్యానికి కారణమేంటి



నందమూరి కళ్యాణ్ రామ్ తెర మీద కనిపించి ఏడాది దాటేసింది. 2023 డిసెంబర్ లో డెవిల్ రిలీజయ్యాక మళ్ళీ దర్శనం లేదు. దీంతో పాటు అదే ఏడాది అమిగోస్ రూపంలో మొత్తం రెండు ఫ్లాపులు చవి చూసి కొంత బ్రేక్ తీసుకున్నాడు. అయితే తన ఇరవై ఒకటవ సినిమా మీద మంచి అంచనాలే నెలకొన్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ సంవత్సరానికి పైగానే నిర్మాణంలో ఉంది. పలు టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. మెరుపు, రుద్ర అంటూ ఫిలిం నగర్ లో మాట్లాడుకున్నారు కానీ ఫైనల్ గా ఏది ఫిక్స్ చేస్తారనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు.షూట్ చివరి దశకు చేరుకుంది. మేజర్ ఫేమ్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ విజయశాంతి. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నటించను అని చెప్పిన రాములమ్మ ఈ కళ్యాణ్ రామ్ కథ విపరీతంగా నచ్చడం వల్ల ఓకే చెప్పారు. పైగా కర్తవ్యం పోలీస్ ఆఫీసర్ వైజయంతి పాత్రని రీ క్రియేట్ చేయడంతో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్ష, మంగళవారం ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చడం మరో అట్రాక్షన్. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు సరైన రీతిలో ప్రమోషన్ చేసుకుంటే ఖచ్చితంగా అంచనాలు రేపొచ్చు. ఆలస్యానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఓటిటి డీల్ తో పాటు వేసవి మొత్తం పెద్ద సినిమాలతో రిలీజ్ డేట్లు లాకైపోవడంతో సరైన తేదీ కోసం చూస్తున్నారట. దేవరతో తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ అందుకున్నాక అన్న కళ్యాణ్ రామ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.